మాజీ ఎమ్మెల్యే పరామర్శ

సత్తుపల్లి, డిసెంబర్ 15 : పట్టణంలోని రాజీవ్‌నగర్ 7వ వార్డుకు చెందిన ముద్రగడ సత్యనారాయణ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఫోన్ ద్వారా కుటుంబసభ్యులను పరామర్శించారు.

నేత్రదానం : పట్టణంలోని రాజీవ్‌నగర్ 7వ వార్డుకు చెందిన ముద్రగడ సత్యనారాయణ (53) ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. కుటుంబసభ్యుల అనుమతితో లయన్స్‌క్లబ్ వారు మృతుని నేత్రాలను సేకరించారు.

ఇసుక అక్రమ రవాణాను నివారించాలి

వేంసూరు, డిసెంబర్ 15 : దుద్దెపూడి గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నా అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుపాన్ కారణంగా తమ్మిలేరు కాలువలో పెద్ద ఎత్తున ఇసుక చేరిది. నీటి ప్రవాహం తగ్గగానే ఇసుక దళారులు అక్రమ రవాణాను ప్రారంభించారు. సంబంధిత శాఖ అధికారులు, ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తపాలా ఉద్యోగుల సమ్మె

నిరసన తెలుపుతున్న తపాలా ఉద్యోగులు

కారేపల్లి,డిసెంబర్15 : పోస్టాఫీస్ కార్యాలయం ఎదుట జీడీఎస్‌లు తలపెట్టిన నిరవధిక సమ్మె శుక్రవారంతో నాలుగో రోజుకు చేరుకున్నది. వారు మాట్లాడుతూ తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు.యూనియన్‌లకు అతీతంగా జీడీఎస్‌లు సమ్మెలో పాల్గొని పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.కె.మౌలాలి, అహ్మద్, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, ఎం.డీ.రియాజ్, తాతా అచ్చారావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 15 : గ్రామీణ డాక్ సేవక్ నిరవధిక సమ్మె శుక్రవారం 5వ రోజుకు చేరింది. సమ్మెకు సీపీఐ, సీపీఎం నాయకులు మద్ధతు పలికి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో ప్రదర్శన నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ యోగేశ్వరరావుకుఅందజేశారు. కార్యక్రమంలో తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు నివాళి

వైరాటౌన్, డిసెంబర్ 15 : వైరాలోని పాత బస్టాండ్‌లో గల పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద వైరా పట్టణ మండల వర్తక సంఘం నాయకులు నివాలిఅర్పించారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు వనమా విశ్వేశ్వరరావు, భూమాత కృష్ణమూర్తి, మిట్టపల్లి సత్యంబాబు, రాయల ప్రసాద్, వజినేపల్లి చక్రవర్తి, శివశంకర్, సుమంత్, ఉదయ్‌తేజ, సుజిత్, కిషోర్, అవినాశ్, నిఖిల్, శ్రీను, రాజా, మిట్టపల్లి కృష్ణవేణి, అన్నపూర్ణ, గీత, రోజా పాల్గొన్నారు.

వర్తక సంఘం నాయకుల నివాళి

మంత్రి తుమ్మలకు భట్టి అభినందనలు

మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి సీతక్కకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎమ్మెల్యే

వైరాటౌన్, డిసెంబర్15 : హైదరాబాద్ సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం ఉదయం వ్యవసాయశాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళిశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, మట్టా రాగమయి, కోరం కనకయ్య, మాలోతు రాందాస్‌నాయక్, మాజీ ఎమ్మెల్యే వీరయ్య, కాంగ్రెస్ నాయకులు దుర్గాప్రసాద్, లక్ష్మీనారాయణ, రాయల నాగేశ్వరరావు, నల్లమల వెంకటేశ్వర్లు, తుమ్మల యుగంధర్, సాదు రమేశ్‌రెడ్డి, కమర్తపు మురళి తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన ఎమ్మెల్యే : సచివాలయంలో శుక్రవారం పలువురు మంత్రులను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ కలిశారు. పంచాయతీరాజ్ మంత్రి దనసరి సీతక్కతో పాటు పలువురు మంత్రులను ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

'మహాలక్ష్మి' పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 15 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఫ్రీబస్ సర్వీస్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ సూపర్‌వైజర్ బాలస్వామి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఐకేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మహాలక్ష్మి పథకానికి విశేష స్పందన లభించిందని, ప్రతిఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం గతంలో రూ.5లక్షలు ఉండగా రూ.10లక్షలకు పెంచడంతో పేదలకు ఆరోగ్యపరంగా కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. సదస్సులో సెక్రటరీ సరోజిని, ఎంపీడీవో జయరామ్, ఐకేపీ ఏపీఎం సుబ్బారావు, ఈవో రత్నకుమారి, సీసీలు, మహిళలు పాల్గొన్నారు.

కల్లూరు, డిసెంబర్ 15 : గ్రామదీపికలు, గ్రామసమాఖ్యలతో పాటు మహిళలు మహాలక్ష్మి పథకంలో ఫ్రీబస్ సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సాంబశివుడు, ఎంపీడీవో రవికుమార్, ఏపీఎం వెంకటరామారావు అన్నారు. మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలపై వారు శుక్రవారం జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి తెల్లకార్డు కలిగిన కుటుంబాలకు ఉచిత వైద్యం అందుతుందని గుర్తుచేశారు. ఈ సదస్సులో ఆర్టీసీ విలేజ్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, సీబీవో ఆడిటర్ జనార్ధన్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు,గ్రామదీపికలు పాల్గొన్నారు.

కల్లూరు : మాట్లాడుతున్న తహసీల్దార్ సాంబశివుడు

టీబీజీకేఎస్ నాయకుల ప్రచారం

రామవరం, డిసెంబర్ 15 : సింగరేణిలో ఈ నెల 27వ తేదీన జరిగే గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల సందర్భంగా టీబీజీకేఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. జీకేవోసీ, పీవీకే 5 గనుల్లో జరిగిన గేట్ మీటింగ్‌లో ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ మాట్లాడారు. ఐదు సంవత్సరాల్లో ఏరియాలో కార్మికులకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ అవినీతికి తావులేకుండా నిస్వార్థంగా సేవలు అందించామని గుర్తుచేశారు. వీకే 7 మైన్, జీకేవోసీ మైన్ మూత పడినప్పుడు మెజార్టీ కార్మికులను ఏరియాలోనే సర్దుబాటు చేసి కార్మికులకు అండగా నిలిచామన్నారు. మళ్లీ టీబీజీకేఎస్‌ను గెలిపించాలని కోరారు. కూసన వీరభద్రం, కాపు కృష్ణ, గోపు కుమార్, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, గడప రాజయ్య, రవి, సదానందం, చాట్ల రామారావు, గణేశ్, రాజేంద్రప్రసాద్, విజయకుమార్, భద్రయ్య పాల్గొన్నారు.

ప్రచారంలో మాట్లాడుతున్న టీబీజీకేఎస్ నాయకులు

18న బాల్‌బ్యాడ్మింటన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్ల ఎంపిక

బోనకల్లు, డిసెంబర్ 15: బోనకల్లు శాంతి స్నేహ యూత్, ఖమ్మం జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 18న బోనకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 8 గంటలకు సీనియర్, జూనియర్ బాలబాలికల విభాగంలో ఖమ్మం జిల్లా జట్ల ఎంపిక నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు, అధ్యక్షుడు వీ సురేశ్, ఉపాధ్యక్షుడు టీ రామచంద్రరాజు, కోచ్ అమరేషు లింగయ్య తెలిపారు. జూనియర్ విభాగాల ఎంపికలకు వచ్చే వారు వారి వయస్సు ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డులను తీసుకొని రావాలని సూచించారు. జూనియర్ విభాగంలో పాల్గొనే క్రీడాకారులు 2/01/2005 తర్వాత జన్మించిన వారై ఉండాలని తెలిపారు. సీనియర్ పురుషుల జట్లను ఈ నెల 17న ఉదయం 9 గంటలకు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో ఎంపిక చేస్తారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 23, 24 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

రోబోటిక్స్‌పై వర్క్‌షాపు

ఖమ్మం రూరల్, డిసెంబర్ 15: మండలకేంద్రంలోని జలగంనగర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోబోటిక్స్ స్కిల్స్‌పై 7, 8, 9వ తరగతి భౌతికశాస్త్రం విద్యార్థులకు సాహోం అకాడమీ ఆధ్వర్యంలో ఒక్క రోజు వర్క్‌షాపు నిర్వహించారు. కిడ్స్ ఆపరేటివ్ చేయగలిగిన అంశాలకు సంబంధించి 21 మంది విద్యార్థులతో క్లబ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం, ఎంఈవో ఎం శ్యాంసన్ మాట్లాడుతూ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని హార్డ్‌వేర్ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. అనంతరం ఫిజిల్ సైన్స్ ఉపాధ్యాయురాలు వసంతలక్ష్మి వందన సమర్పన చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన ఎమ్మెల్యే రాగమయి

మంత్రులను కలిసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లి టౌన్, డిసెంబర్ 15 : ఖమ్మం, నల్గొండ జిల్లాల ఇరిగేషన్ రివ్యూ సమావేశం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో శుక్రవారం జరిగింది. సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో పాటు రెండు జిల్లాల ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలో సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా యాతాలకుంట గ్రామంలో భూములు కోల్పోయిన రైతుల పరిహారం పెండింగ్ సమస్యపై ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడారు.

స్పీకర్‌కు శుభాకాంక్షలు

సత్తుపల్లి టౌన్, డిసెంబర్ 15 : రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో ఎమ్మెల్యే మట్టా రాగమయి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్‌కుమార్‌కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులకు గ్లాసులు, ప్లేట్లు అందజేత

తల్లాడ, డిసెంబర్15 : పినపాక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మేమున్నాము స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ప్లేట్లు, గ్లాసులు అందించారు. కార్యక్రమంలో సంస్థ బాధ్యులు గంధం వరుణ్, వలంటీర్లు డోకుపర్తి మోహన్‌కృష్ణ, రంగా శ్రీసాయికుమార్, కిరణ్, చందా అక్షయ్, జయంత్ పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేకం

పాల్వంచ రూరల్, డిసెంబర్ 15 : మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో శ్రీకనకదుర్గ అమ్మవారికి అర్చకులు శక్రవారం ఘనంగా పంచామృతాభిషేకం జరిపారు. ఆలయం ఎదురుగా ఉన్న అమ్మవారి జన్మస్థలం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు, కుంకుమ, గాజులు, ఒడిబియ్యం సమర్పించారు. మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం జరిపి, పంచహారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం జరిపించారు. వివిధ ప్రాంతాలకు చెందిన అయ్యప్ప, భవానీ భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **అన్నం రవి**, S/o : **గోపయ్య, వయస్సు :** 53 సం॥లు, **వృత్తి :** డ్రైవర్, **నివాసం :** ఇ.నెం. 1-9H, గాంధీనగర్ కాలనీ గ్రామము, చింతకాని మండలము, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారెస్సుల రిజిస్ట్రారు మరియు ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో, ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, చింతకాని మండలము, గాంధీనగర్ కాలనీ గ్రామ పంచాయితీ పరిధిలోగల, పందిళ్ళపల్లి రెవిన్యూ పరిధిలో గల A.C.Sheet Roof House ఇ.నెం. 1-9H, Assessment No:11, గల మొత్తం విస్తీర్ణం : 149-99 చ॥గ॥ = 125-41 చ॥మీటర్లలో గల A.C.Sheet Roof House నిర్మాణ వైశాల్యము : 119-00 Sq.Feets టాయిలెట్స్ యుక్తముగా మరియు అందుగల విద్యుత్ ఫిట్టింగ్స్, సమస్త ఫిక్చర్స్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 5840/2022** గల స్థిరాస్తినకు సరిహద్దులు : **తూర్పు:** ఇతరుల ఇల్లు, **పడమర :** గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** సరోజిని గారి ఇల్లు, **దక్షిణం :** ఇతరుల ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటమని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచింపడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.